క్లుప్తంగా

రామలింగేశ్వరునికి వెండి ముఖకవచం బహూకరణ



కలిగిరి: స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువైన రామలింగేశ్వరస్వామికి దాతలు వెండి ముఖ కవచాన్ని సోమవారం బహూకరించారు. కలిగిరికి చెందిన సంగన మాల్యాద్రిరెడ్డి, సానా వెంకటేశ్వరరెడ్డి, చింతంరెడ్డి పెదసుబ్బారెడ్డి, నర్రావుల అంకిరెడ్డి, బాపతు శ్రీనివాసులురెడ్డి, అముదం పిచ్చిరెడ్డి రూ.1.50 లక్షల విలువైన వెండి ముఖ కవచాన్ని ఆలయ ధర్మకర్త సుద్దల శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరునికి విశేష పూజలు, కల్యాణం నిర్వహించారు. మహిళలకు వాయనం చీరలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



కావలి: మండల తహసీల్దార్‌గా పీ శ్రావణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అల్లూరు తహసీల్దార్‌గా లక్ష్మీనారాయణ



అల్లూరు: మండల తహసీల్దార్‌గా ఏ లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎన్ దుర్గేశ్వరరావు పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కాగా నూతన తహసీల్దార్‌కు డీటీ నాగలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేశారు.

అనంతసాగరం తహసీల్దార్‌గా వీరవసంతరావు




సోమశిల: అనంతసాగరం మండల తహసీల్దార్‌గా వీరవసంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. నూతన తహసీల్దార్‌ను డీటీ గిరీష్‌తో పాటు ఇతర సిబ్బంది శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

జలదంకి తహసీల్దార్‌గా హేమంత్‌కుమార్



జలదంకి: మండల నూతన తహసీల్దార్‌గా పీ హేమంత్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో బోగోలు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లాకు వెళ్లారు. తిరిగి జలదంకి తహసీల్దార్‌గా వచ్చారు. జలదంకిలో పనిచేస్తున్న ఎన్ వాసు తిరిగి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

దుత్తలూరు తహసీల్దార్‌గా నాగరాజు




దుత్తలూరు: మండల నూతన తహసీల్దార్‌గా యనమల నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

చేజర్ల తహసీల్దార్‌గా రమణారావు



చేజర్ల: మండల నూతన తహసీల్దార్‌గా ఏవీ రమణారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసే అర్జీల పరిష్కారానికి చొరవచూపుతామన్నారు.

వింజమూరు తహసీల్దార్‌గా హమీద్



వింజమూరు (ఉదయగిరి): వింజమూరు మండల తహసీల్దార్‌గా ఎస్ఎం హమీద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో సమావేశమై రెవెన్యూ సమస్యలపై సమీక్షించారు.

సర్కారు బడిపై నిర్లక్ష్యపు నీడలు

- పేద పిల్లలపై ప్రభుత్వం చిన్నచూపు
- స్టూడెంట్ కిట్ల పంపిణీలో జాప్యం
- రుచి మారిన మధ్యాహ్న భోజనం
- టీచర్ల కొరతతో సా..గని బోధన
- సర్దుబాటుకు ఉపాధ్యాయుల నిరాకరణ

సర్కారు బడిపై మళ్లీ నిర్లక్ష్యపు నీడలు కమ్ముకుంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కొత్త హంగులద్దుకుంటూ సాగిన చదువుల విప్లవం..కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోపే చతికిలబడింది. బడులు తెరిచి 50 రోజులు దాటినా విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాకానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు అందలేదు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో బోధన సాగడం లేదు. సర్దుబాటుకు ఎంఈఓలు ప్రయత్నించినా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడంతో వెళ్లేందుకు ఉపాధ్యాయులు నిరాకరిస్తున్నారు. మధ్యాహ్న భోజనం సైతం రుచి తగ్గుతూ వస్తోంది. గత ప్రభుత్వం అందజేసిన అమ్మఒడి వంటి ప్రోత్సాహాన్ని అందించకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

సాక్షి నెట్‌వర్క్ : ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకుని యాభై రోజులకు పైగా గడిచినా కూటమి ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ బడులపై పెద్దగా శ్రద్ధ పెడుతున్నట్టు కనిపించడం లేదు. గత ప్రభుత్వం ముందస్తుగా సిద్ధం చేసి ఉంచిన విద్యాకానుక కిట్ల పంపిణీ నుంచి మధ్యాహ్న భోజనం నాణ్యత, తల్లికి వందనం పథకం అమలు, టోఫెల్ క్లాసుల నిర్వహణ, ఉపాధ్యాయుల సర్దుబాటు వరకు సర్కారు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

రుచి మారిన భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచి మారింది. మెనూను అమలు చేసినా నాణ్యత లేకుండా భోజనం వడ్డిస్తున్నారు. ఒక్కోసారి బియ్యం సరిగా లేక అన్నం చిమిడిపోయి ఉంటోంది. దీంతో తినలేక ఇళ్ల నుంచి క్యారేజీలు తెచ్చుకుంటున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఆయా పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఇంటి దగ్గర నుంచి భోజనం తీసుకొచ్చి తింటున్నా, పాఠశాలలకు వచ్చి తింటున్నట్లు లెక్కలు రాస్తున్న పరిస్థితి ఉంది. హెడ్ మాస్టర్లు, ఏజెన్సీల నిర్వాహకులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- కూటమి ప్రభుత్వం వచ్చాక చేజర్ల మండలంలోని కొన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులతో టీడీపీ నాయకులు బలవంతంగా రాజీనామా చేయించి తమకు అనుకూలమైన వారిని నియమించుకుని నాణ్యత లేకుండా భోజనం వడ్డిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించగా 378 మంది విద్యార్థులకు గానూ 372 మంది భోజనం చేస్తూ కనిపించారు. మెనూ ప్రకారం వెజిటేబుల్ పలావు, ఉల్లగడ్డ, కోడిగుడ్డుతో చేసిన కూర, చిక్కి అందజేశారు. వెజిటేబుల్ పలావు కొద్దిగా మెత్తగా కనిపించింది. దీంతో పెద్దగా తినేందుకు విద్యార్థులు సముఖత చూపలేదు. నాణ్యమైన బియ్యం పంపిణీ చేయకపోవడంతో ఇలాంటి సమస్య తలెత్తుతోందని నిర్వాహకులు తెలిపారు.
- మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో మెనూ ప్రకారం వడ్డించినా నాణ్యత సరిగా ఉండడం లేదు. దీంతో ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. మర్రిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆరుబయటే భోజనం చేస్తున్నారు.

కొత్త విద్యార్థులకు అందని స్టూడెంట్ కిట్లు

పాఠశాలలు తెరిచి రెండు నెలలవుతున్నా ఇంకా కొందరు విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు, యూనిఫామ్ అందలేదు. గత ప్రభుత్వం ముందుచూపుతో బడి తెరిచిన రోజే విద్యార్థులకు స్కూల్ బ్యాగు, బూట్లు, పుస్తకాలు, యూనిఫామ్‌ను అందించేందుకు కిట్లను సిద్ధం చేసి ఉంచింది. గత విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో ఉన్న రోల్‌కు అనుగుణంగా కిట్లను సిద్ధం చేసి మండల కేంద్రాలకు పంపిణీ చేసింది. అయితే కొన్ని పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు కిట్లు అందలేదు. ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురం, కలిగిరి, జలదంకి, తదితర మండలాల్లో 400 మంది విద్యార్థులకు ఇంకా కిట్లు అందాల్సి ఉంది. ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టామని, వచ్చిన వెంటనే అందజేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల్లోనూ నెలకొని ఉంది.

సర్దుపాట్లు

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండగా..మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేని చోట బోధన కుంటుపడుతోంది. ఎంఈఓలు ఉపాధ్యాయుల సర్దుబాటుకు యత్నించినా అక్కడికి వెళ్లేందుకు ఉపాధ్యాయులు సుముఖత చూపడం లేదు. ప్రభుత్వం చర్యలు చేపడితేనే వెళతామని చెబుతున్నట్లు సమాచారం.

- ఉదయగిరి నియోజకవర్గంలో 420 పాఠశాలలకు గానూ 27 ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి.
- మర్రిపాడు మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి 49 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 290 మంది విద్యార్థులు ఉన్నారు. 16 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుల పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. కంపసముద్రం పాఠశాలలో 145 మంది విద్యార్థుల ఉండగా, ఐదు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- చేజర్ల మండలంలో ఐదు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- సంగం మండలంలో సంగం ఎస్సీ కాలనీ, వెంగారెడ్డిపాళెం జీపీ, మర్రిపాడు ట్రైబల్, కోలగట్ల మెయిన్ పాఠశాలల్లో నాలుగు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- ఆత్మకూరు మండలంలో ప్రాథమిక పాఠశాలలు 57, ప్రాథమికోన్నత పాఠశాలలు 6, జెడ్పీ ఉన్నత పాఠశాలలు 12 ఉన్నాయి. మొత్తం 159 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, 153 మంది పనిచేస్తున్నారు. నారంపేట ఎంపీపీఎస్-2, కరటంపాడు బీసీ, పాతజంగాలపల్లి, అప్పారావుపాళెం ఎస్సీ పాఠశాలల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయి.
- అనంతసాగరం మండలంలో 9 జిల్లా పరిషత్ ఉన్నత, 56 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు, ఒక గురుకుల పాఠశాల ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 253 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఉన్నత పాఠశాలల్లో 11, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల్లో 5 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

34 మంది విద్యార్థులు..ఒకే టీచర్

కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 34 మంది విద్యార్థులు ఉన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా గతేడాది ఒక ఉపాధాయుడు పదోన్నతిపై బదిలీ అయి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఒకే ఉపాధ్యాయిని మాత్రమే ఉన్నారు. మరో ఉపాధ్యాయుడిని మండలాధికారులు సర్దుబాటు చేయలేక పోతున్నారు. దీంతో 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు బోధించడంతో పాటు పాఠశాల నిర్వహణ బాధ్యతను నిర్వర్తించాల్సి రావడంతో ఉపాధ్యాయిని సతమతమవుతున్నారు.



కృష్ణారెడ్డిపాళెం ఎస్సీకాలనీలో 34 మందికి బోధన చేస్తున్న ఒకే ఉపాధ్యాయిని

ఉదయగిరి నియోజకవర్గ సమాచారం

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	స్టూడెంట్ కిట్లు	ఉపాధ్యాయులు	ఖాళీలు
ఉదయగిరి	60	3,401	3,401	191	0
వరికుంటపాడు	58	2,467	2,467	166	0
కలిగిరి	69	3,250	3,172	198	4
సీతారామపురం	40	2,005	1,899	123	0
దుత్తలూరు	39	2,287	2287	186	2
జలదంకి	58	3,788	3,572	225	11
వింజమూరు	48	3247	3247	174	7
కొండాపురం	48	3230	3230	238	3
మొత్తం	420	23,675	23,275	1501	27

కావలి నియోజకవర్గ సమాచారం

ప్రాథమిక	227
విద్యార్థుల సంఖ్య	13,202
ప్రాథమికోన్నత	48
విద్యార్థులు	5,667
ఉన్నత పాఠశాలలు	77
విద్యార్థుల సంఖ్య	18,397

ఆత్మకూరు నియోజకవర్గ సమాచారం

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
ఆత్మకూరు	75	4,829
ఏఎస్‌పేట	63	2,542
మర్రిపాడు	90	4,610
చేజర్ల	40	2,005
సంగం	57	5,663
అనంతసాగరం	70	3,892



మర్రిపాడు ఉన్నత పాఠశాలలో ఆరు బయట భోజనం చేస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయుడిని నియమించాలి



నాకు ఇద్దరు పిల్లలు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి, 3వ తరగతి చదువుతున్నారు. గతేడాది వరకు పాఠశాలలో ఇద్దరు ఉపాధాయులు ఉండేవారు. ఒకరు పదోన్నతిపై వెళ్లారు. ఈ ఏడాది ఒక్క ఉపాధ్యాయిని మాత్రమే చదువు చెబుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలి.

– నలతాటి లావణ్య, కృష్ణారెడ్డిపాళెం, కలిగిరి మండలం

విద్యార్థుల పట్ల ఉదారతతో వ్యవహరించాలి



పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వాలు ఉదారతతో వ్యవహరించాలి. గత ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికి అమలు చేసిన పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రస్తుత పాలకులు అంతకుమించి సంస్కరణలు అమలు చేస్తే వారికి మరింత గౌరవం పెరుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– అడ్డబాల నాగేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, మహిమలూరు జెడ్పీ ఉన్నత పాఠశాల

మెరుగైన బోధనను అందించాలి



అనాదిగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా విధానాలు సక్రమంగా లేవు. కాలానుగుణంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు సంస్కరణలు చేపట్టి సరైన విధానాలు అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థుల భవితకు బాటలు వేయాలి

–మల్లవరపు అశోక్, ఏపీఎస్ రాష్ట్రాధ్యక్షులు

తల్లిపాలు అమృతంతో సమానం



ఉదయగిరి: పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న అంగన్‌వాడీలు



కావలిలో బాలింతలకు సిరప్‌ల పంపిణీ



ఆత్మకూరురూరల్: మహిమలూరులో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనూషాకుమారి

ఉదయగిరి: తల్లిపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తేజస్విని, గండిపాళెం పీహెచ్‌సీ ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మండలంలోని వెంగళరావునగర్, దాసరపల్లి, దేకూరుపల్లి, గానుగపెంటపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. అంగన్‌వాడీలు, వైద్యారోగ్య సిబ్బంది తల్లిపాల విశిష్టతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. తల్లులు, గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య, ఎంఎల్‌హెచ్‌పీ సురేష్, ఆరోగ్య కార్యకర్తలు హసనయ్య, మన్సూర్, పద్మావతి, విజయ, అంగన్‌వాడీ కార్యకర్తలు మమత, మహాలక్ష్మి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని జీ కొండారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీలు తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలు సుబ్బలక్ష్మి, సుజాత, పుల్లమ్మ, రూతమ్మ, శాంతి, భవానీ పాల్గొన్నారు.

సీతారామపురం: మండలంలోని మారంరెడ్డిపల్లి, సంజీవరెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీలు తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. గుండుపల్లి, మారంరెడ్డిపల్లి, ఓగూరువాండ్లపల్లి, సంజీవరెడ్డినగర్, బసినేనిపల్లి, కొయ్యలపాడు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరు, దేపూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. మహిమలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూషా ముఖ్యఅతిథిగా హాజరై తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఆయూష్ వైద్యాధికారి అబ్దుల్‌రజాక్, హెల్త్‌సూపర్‌వైజర్లు సైదా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నారాయణమ్మ, నాగేశ్వరమ్మ, ఏఎన్ఎం విజయకుమారి, వైద్యారోగ్య శాఖ సిబ్బంది కేశవరత్నమ్మ, శారద, జయకుమారి, రాములమ్మ, సుజాత, నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కావలి : పట్టణంలోని జనతాపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల సముదాయంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలు కే సునీత, కే స్వర్ణకుమారి, ఏఎన్ఎంలు సుహాసిని, కే రాజేశ్వరి, బొట్లగుంట హరిబాబు పాల్గొన్నారు.



సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లిలో



వరికుంటపాడు మండలం జీకొండారెడ్డిపల్లెలో..

ఫ్యామిలీ డాక్టర్ సేవలు

వరికుంటపాడు: మండలంలోని గణేశ్వరపురంలో ఫ్యామిలీడాక్టర్ సేవలను సోమవారం అందజేశారు. వైద్యాధికారిణి కరిష్మా 42 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం మంచానికే పరిమితమైన రోగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

805 పొగాకు బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం 805 పొగాకు బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 896 బేళ్లు రాగా, 805 బేళ్లను విక్రయించామన్నారు. వేలంలో కిలో పొగాకు గరిష్ఠంగా రూ.358, కనిష్ఠంగా రూ.205, సగటున రూ.305.54 ధర పలికిందని తెలిపారు. వేలంలో 17 కంపెనీల వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరులో పోతురాజు సహిత అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం నుంచి వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. ముదిరాజుల ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు విశేష పూజలు, అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు.

పాఠశాలలో తనిఖీలు

ఉదయగిరి: మండలంలోని దుర్గంపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ తోట శ్రీనివాసులు సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించి రిజిష్టర్లను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు జాఫర్‌అహ్మద్, ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి ఉన్నారు.

ముగిసిన గంధోత్సవం



ఉదయగిరి: స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో ఉన్న హజరత్ ఖ్వాజాషా సయ్యద్ అబ్దుల్‌ఖాదర్ ఖాన్‌సాహెబ్ ఖాదరీబౌలియా దర్గాలో జరుగుతున్న గంధమహోత్సవం సోమవారం తహలీల్ ఫాతెహా కార్యక్రమంతో ముగిసింది. ముస్తఫా అలీఖాన్‌సాహెబ్ కుటుంబ సభ్యులు గలీఫ్ ఫాతెహాను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సంగం/అనుమసముద్రంపేట: సంగం, హసనాపురంలోని ఐటీఐ కళాశాలల్లో ప్రవేశానికి 2024–25 విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు కె.ఏడుకొండలు, షేక్ గౌస్‌బాషా సోమవారం తెలిపారు. సంగంలో ఫిట్టర్ ట్రేడ్‌లో సీట్లు ఉన్నాయని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 26వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 29న ఉదయం 10 గంటలకు ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని సంగం ఐటీఐలో, హసనాపురంలోని ఐటీఐల్లో జరిగే కౌన్సెలింగ్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని కోరారు. సంగం ఐటీఐ వివరాల కోసం 98667 20544, 99639 50604, 63005 99477 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మర్యాదపూర్వకంగా..



ఉదయగిరి: విజయవాడలోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్‌నజీర్ సెక్రటరీ డాక్టర్ ఎం హరిజవహర్‌లాల్‌ను రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హరిజవహర్‌లాల్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లించాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సూచించారు. రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు పీవీ రమణయ్య, సభ్యులు వీకే ప్రకాష్, సలహాదారు మామిడిపల్లి బాలగంగాధర్, వెంకటశ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎంసీ ఎన్నికల నిర్వహణపై అవగాహన

సంగం: స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఎంఈఓలు జానకీరాం, మల్లయ్య ఎస్‌ఎంసీ ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్‌ఎంసీ ఎన్నికలను ప్రతిపాఠశాలలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ అకడమిక్ క్యాలెండర్‌పై సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ

బీసీజీ వ్యాక్సినేషన్ పరిశీలన



వ్యాక్సిన్లు వేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

వరికుంటపాడు: మండలంలోని జడదేవిలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైద్యారోగ్య సిబ్బంది 80 మందికి వ్యాక్సిన్లు వేశారు. వరికుంటపాడు పీహెచ్‌సీ నర్స్ సుశీలమ్మ వ్యాక్సినేషన్‌ను పరిశీలించి సూచనలు చేశారు. వయోజనులు ముందస్తుగా వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల క్షయ వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన



వరి పంటలను పరిశీలిస్తున్న ఏఓ శశిధర్

చేజర్ల: మండలంలోని పెరుమాళ్లపాడులో ఎడగారు కింద సాగుచేసిన వరి పంటను మండల వ్యవసాయాధికారి శశిధర్ సోమవారం పరిశీలించారు. నల్లి తెగులు ఆశించి ఉండడం గమనించి రైతులకు సస్యరక్షణ చర్యలను సూచించారు. నల్లి నివారణకు ఒబెరాన్ అనే మందును పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ వెంకటేశ్వర్లు, వీఏఏ బ్రహ్మానంద, రైతులు హజరత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పంట బీమాపై అవగాహన

అల్లూరు: మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో పంట బీమాపై అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీహరి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 12 యూనిట్లు ఉండగా, 4 యూనిట్లలో మాత్రమే పంటలు సాగుచేసి ఉన్నారని తెలిపారు. పంట వేసిన 30 రోజులకు డేటాను తీసుకుంటామన్నారు. సాధారణం కన్నా తక్కువగా పంట దిగుబడులు వస్తే వారికి బీమా పరిహారం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.



పంట బీమాపై అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రీహరి